www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 1 అక్టోబర్ 2025
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం

మాలపాడు గ్రామంలో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపీ నిధులు నుంచి రూ.12.50 లక్షల నిధులు మంజూరుచేశారు. పనులు ప్రారంభానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల అభివృద్ధికి రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి ప్రాధాన్యత నిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మాలపాడు గ్రామ సర్పంచ్ నేమాల సుజనా సంతోష్, వైస్ ప్రెసిడెంట్ సూర్యా రావు, సెక్రటరీ నాగ దేవి, వైసిపి మండల కన్వీనర్ పోలిశెట్టి ప్రసాద్, వెల్ల సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, గుర్రం సూరిబాబు, పందిరి మౌళి తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎంపీ బోస్

పెరుగుతున్న వరద ఉధృతి

- ఆందోళనలో లంక గ్రామాలు
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - యంత్రాంగం

గోదావరికి వరద ఉధృతి అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటికే జిల్లాలో పలుచోట్ల లంక గ్రామాలకు వెళ్లే దారులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పలుచోట్ల కాజ్‌వేలపై నీరు చేరింది. దీంతో లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికార యంత్రాంగ అప్రమత్తమైంది. సహాయ చర్యలను చేపట్టింది.

మామిడికుదురు: ఒక పక్క వర్షాలు మరో పక్క వరద తగ్గుతూ పెరుగుతుండటంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతుండడంతో ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. అప్పనపల్లి కాజ్ వే మూడవరోజు రెండు అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తుండటంతో పెదపట్నం లంక, బి.దొడ్డవరం, అప్పనపల్లి గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. దసరా సందర్భంగా బాలబాలాజీ దర్శనానికి వచ్చే యాత్రికులు వరద నీటిలో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాల బాలాజీ స్నానఘట్టం పూర్తిగా వరద నీటిలో మునిగి పోవడంతో సుదూర ప్రాంతాల నుంచి బాలబాలాజీ దర్శనానికి వచ్చే యాత్రికులు స్నానమాచరించడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాశర్లపూడి బాడవలో పల్లవ పాలెం, పాశర్లపూడిలంక శివారు శ్రీరామపేట, పెదపట్నం రహదారులను వరద నీరు ముంచెత్తడంతో ఆయా ప్రాంతాల వాసులు అవస్థలు ఎదుర్కొంటున్నారు నాలుగవ సారి అరటి తోటలను వరద నీరు ముంచె త్తడంతో తీరని నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు **పి.గన్నవరం:** వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి డిఆర్‌డిఎ పీడీ జయచంద్ర గాంధీ అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ పి.శ్రీ పల్లవి, అధికారులతో కలిసి మంగళవారం వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. వరద తగ్గుతూ పెరుగుతుండటంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. తహశీల్దార్ పి.శ్రీ పల్లవి, రెవెన్యూ సిబ్బందితో కలిసి గంటి పెదపూడి వద్ద పడవపై వెళ్లి నాలుగు లంక గ్రామాల ప్రజలను కలిసి వారి సమస్యలను డిఆర్‌డిఎ పీడీ జయచంద్ర తెలుసుకున్నారు. చాకలిపాలెం శివారు కనకాయలంక, మానేపల్లి శివారు శివాయలంక కాజ్వేలను పరిశీలించారు. పడవల్లో రాకపోకలు సాగించేవారు తప్పని సరిగా లైఫ్ జాకెట్లు ధరించాలన్నారు. వారి వెంట ఆర్ఐ డాంగే, విఆర్ఒలు స్థానిక రైతులు ఉన్నారు. **ఆత్రేయపురం :** మంగళవారం సాయంత్రానికి బొబ్బర్లంక బ్యారేజీ వద్ద 12.40 అడుగులకు వరదనీరు చేరింది. దీంతో లంక పంట పొలాల రైతులు ఆందోళన చెందుతున్నారు. **అయినవిల్లి:** అయినవిల్లి లంక వెదురుబెడం కాజ్‌వే వద్ద వరద ఉధృతి మరింత పెరగడంతో లంక గ్రామాల ప్రజలు రాకపోకలు ప్రభుత్వం ఏర్పాటు పడవల పైనే ప్రయాణం సాగిస్తున్నారు. కాజ్‌వే వద్ద వరద ఉధృతిని పలువురు అధికారులు, స్థానిక నాయకులు పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇస్తూ లంక గ్రామాల ప్రజలకు త్రాగునీరు కనీస అవసరాలు సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. **కపిలేశ్వరపురం:** గోదావరి నదికి వరద ఉధృతంగా పెరిగింది. దీంతో లంకల గ్రామాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వరద పరిస్థితులను రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది, పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

అయినవిల్లి లంక కాజ్‌వే నీటిమునగడంతో పడవలపైనే ప్రయాణం సాగిస్తున్న లంక గ్రామాల ప్రజలు

కోరిమిల్లిలో ఒడ్డుకు చేర్చిన మత్స్యకారుల బోట్లు

కనకాయిలంక వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న అధికారులు

అప్పనపల్లి కాజ్‌వేపై వరదనీటిలో వాహనదారులు

కేదార్లంకలో వరద పరిస్థితిని పరిశీలిస్తున్న అధికారులు

కార్పొరేటర్‌పై కేసు నమోదు చేయాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మహిళా పారిశుధ్య కార్మికురాలిపై దుర్భాషలాడిన జనసేన కార్పొరేటర్‌పై కేసు నమోదు చేసి శిక్షించాలని ముమ్మిడివరం నగర పంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపుమేరకు మంగళవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు నిమ్మకాయల మహాలక్ష్మి ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన ఆందోళన చేపట్టారు. ఆమె మాట్లాడుతూ గుంటూరు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న పద్మపై దాడి చేయడమే కాకుండా, సభ్య సమాజం తలదించుకునే విధంగా అసభ్య పదజాలంతో దూషించిన జనసేన కార్పొరేటర్‌ను అరెస్టు చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే అనంతపురం జిల్లాలో ఇంజినీరింగ్ కార్మికుడు గౌరీ శంకర్ పై అక్రమ కేసులు బనాయించి,వారి హక్కులను భంగం కలిగించిన వారిపైన కేసు నమోదు చేసే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో దొండపాటి సతీష్, బుంగా లక్ష్మణ్, కాకి రాంబాబు, నిమ్మకాయల వెంకటేష్, బొమ్మి రమణ, రేవు వెంకట లక్ష్మి, పలివెల ప్రసాద్ లతో పాటు పలువురు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులు

బాణసంచా పేలుడులో దంపతుల దుర్మరణం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని విలస గ్రామంలో మంగళవారం కిరాణా షాపులో నిల్వ ఉంచిన బాణసంచా ఒక్కసారిగా పేలడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో వారి కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. మృతులు కంచర్ల శ్రీనివాసరావు (50), ఆయన భార్య సీత (48)గా గుర్తించారు. గాయపడ్డ కుమారుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ భారీ విస్ఫోటనంతో గ్రామంలో ప్రజలంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై అయినవిల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాణసంచా పేలుడు జరిగిన ప్రాంతాన్ని పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు వెళ్లి పరిశీలించారు. అనంతరం డిఎస్‌పితో మాట్లాడారు ఆయన వెంట ఎంపిపి మట్టపర్తి నాగలక్ష్మి పండు, కుసుమ రమణ ,ముడిదండి సత్యనారాయణ జిత్తుక సత్యనారాయణ,సరిపెల్లి కనకరాజు ఉన్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీస్ సిబ్బంది

మృతుల కుటుంబానికి అండగా ఉంటాం

అమలాపురం: అయినవిల్లి మండలం విలస దగ్గర కిరాణా దుకాణంలో జరిగిన పేలుడు ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో దంపతులు శ్రీనివాసరావు సీత మృతి చెందడం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు పొందిన యువకుడుకి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులను ఆదేశించారు. అతను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి

రామచంద్రపురం: విలస గ్రామంలో బాణసంచా పేలి ఇద్దరు మృతి చెందిన ఘటనపై మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీమోహన్ తో మంత్రి మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రెవిన్యూ, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

నివాళులు అర్పిస్తున్న చైర్మన్ సతీష్ తదితరులు

నరసింహదేవర సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - ఆలమూరు

ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ఎంఎల్‌సి, ఆలమూరు కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ వ్యవస్థాపకులు నరసింహదేవర సత్యనారాయణ సేవలు చిరస్మరణీయమని సొసైటీ అధ్యక్షుడు వంటిపల్లి సతీష్ కుమార్ అన్నారు. నరసింహదేవర సత్యనారాయణ 71వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద ఉన్న నరసింహదేవర విగ్రహానికి గ్రామ పెద్దలు, సహకార సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా సొసైటీ డిజిటలైజేషన్ గురించి వివరించి, వ్యాపారాభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రామానుజుల సూర్యప్రకాష్, సభ్యులు గుడాల నాగ వెంకట్రావు, వ్యవస్థాపక వంశికుడు నరసింహదేవర శ్రీను, ఆలయ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఎఎంసి ఉపాధ్యక్షుడు కేతా రాంబాబు, కూటమి నాయకులు ఈదల నలబాబు, రామానుజుల శేషగిరిరావు, ఈదల రాంబాబు, సిఇఒ రామసుబ్రహ్మణ్య చౌదరి, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సమస్యల పరిష్కారానికి ఎన్‌జిఒ కృషి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి ఎపి ఎన్‌జిఒ సంఘం కృషి చేస్తుందని జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి వై.రామకృష్ణ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయం ఆవరణలో మంగళవారం ముమ్మిడివరం తాలూకా ఎన్‌జిఒ సమావేశం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలైన పిఆర్‌సి, ఐఆర్, డిఎ లపై చర్చించారు. అనంతరం తాలూకా నూతన కమిటీ ఎన్నిక నిర్వహిం చారు. ప్రెసిడెంట్‌గా సిహెచ్‌ఎన్‌సిహెచ్.దొర, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సిహెచ్.చిట్టిబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా ఎంఆర్‌కె. ప్రసాద్, పి.ఇందిరా ప్రియదర్శిని, విఎస్.కిరణ్, సెక్రటరీగా బి.రాజేష్, జాయింట్ సెక్రటరీగా జి.కుమార్, జె.బేబీ ప్రసన్న, ఎం.గోపి, మహిళా జాయింట్ సెక్రటరీగా పివి.రమణి, ట్రెజరర్‌గా ఎం.చిట్టిబాబును సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. నూతనంగా ఎన్నికైన సభ్యులను జిల్లా ఇన్‌ఛార్జ్ అధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, పెప కాయల వెంకట కృష్ణలతో పాటు సభ్యులు అభినందించారు.

ముమ్మిడివరం తాలూకా ఎన్‌జిఒ నూతన కార్యవర్గం

అన్నదానానికి రూ. 2.87 లక్షల విరాళం

వాడపల్లిలో దాతలకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుములుగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదాన నిర్వహించేందుకు దాతలు విరాళాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాజమహేంద్రవరం హుకుంపేట చెందిన గాదిరాజు అనిల్‌కుమార్‌శర్మ, వారి కుటుంబ సభ్యులు రూ. 2,87755 విరాళంగా ఇచ్చారు. అలాగే సఖినేటిపల్లి చెందిన సోమిశెట్టి సీతారత్నం, వారి కుటుంబ సభ్యులు రూ.50, 116 ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్‌రావుకు అందజేశారు. అనంతరం దాతలకు స్వామి వారి దర్శనం చేయించారు. అనంతరం దాతలకు తీర్థప్రసాదంతో పాటు వెంకటేశ్వరస్వామి వారి చిత్రపటాలను ఆలయ అధికారు లు అందజేశారు.

బాలబాలాజీ నిత్యాన్నదానానికి రూ.30 వేల విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన ట్రస్ట్‌కు మంగళవారం హైదరాబాద్‌కు చెందిన బండారు హరికిషోర్, వనజ దంపతులకు రూ.30వేలు విరాళంగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణరాజు తెలిపారు. ముందుగా వీరు స్వామి వారిని దర్శించుకున్నార. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి స్వామివారి చిత్రపటము, ప్రసాదం అందజేశారన్నారు.

నిర్లక్ష్యానికి గురైన డ్రెయినేజీ వ్యవస్థ

ప్రజాశక్తి - రాజోలు

రెండు దశాబ్దాలుగా రాజోలు నియోజకవర్గంలో ఉన్న మేజర్ డ్రెయినేజీ వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, విజయవాడకు బూడమేరులాగా రాజోలుకు శంకరగుప్తం డ్రెయిన్ ఇబ్బందికరంగా మారిందని ఎంఎల్‌ఎ దేవవరప్రసాద్ అన్నారు. మంగళవారం కేశనపల్లి నుంచి గోగన్నమఠం వరకు అధికారులు, నాయకులు, స్థానిక రైతులతో కలిసి బోటులో శంకరగుప్తం డ్రెయిన్ స్థితిగతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ బోటులో దాదాపు మూడు గంటల పాటు 12 కిలోమీటర్ల దూరం పరిశీలించామన్నారు. నియోజకవర్గం పల్లపు ప్రాంతం కావడంతో 4000 టిఎంసిల నీరు వశిష్ట, వైనతేయ నదుల ద్వారా సముద్రంలో కలుస్తుందన్నారు. దీంతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ 23 కి.మీ పొడవు ఉందని మొదటి 7.5 కి.మీ డిసిల్టింగ్‌చ అదే విధంగా చివర 7.5 కి.మీ డిసిల్టింగ్ చేశారన్నారు. మధ్యలో 8 కి.మీ డిసిల్టింగ్ చేయకుండా వదిలేయడం వలన శంకరగుప్తం డ్రెయిన్‌లో కలిసే మీడియం, మైనర్ డ్రెయిన్ల నీరు సముద్రంలోకి పూర్తిస్థాయిలో వెళ్ళక గోదావరిలోకి పారక అది కాక సముద్రం పోటు సమయంలో తిరిగి ఉప్పు నీరు చేరి ఇబ్బందికరంగా తయారవుతుందన్నారు. దీంతో చుట్టు పక్కల ప్రాంతాలలో పంటలు పూర్తిగా నాశనం అయ్యాయని రిజిస్టర్డ్ ఆయకట్టు 14 వేల ఎకరాలు నుంచి నాలుగున్నర వేల ఎకరాలకు పడిపోయిందన్నారు. సుమారు లక్షన్నర కొబ్బరి చెట్లు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. సంబంధిత మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని ఈ నెల 2న మంత్రి ఈ ప్రాంతానికి వస్తారని తెలిపారు. పూడిక తీసి గట్లు బలపరచాలి అని త్వరలో జిఒ విడుదల వుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిఎం, డిప్యూటీ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లామన్నారు. త్వరలో ఉప ముఖ్యమంత్రి ఈ ప్రాంతంలో పర్యటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, సంబంధిత అధికారులు, స్థానిక రైతులు, నాయకులు పాల్గొన్నారు.

శంకరగుప్తం డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ వద్దు

అమలాపురంలో వైసిపి ఎస్‌సి విభాగం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేయిద్దని జిల్లా వైసిపి ఎస్‌సి సెల్ విభాగం ఆధ్వర్యంలో అమలాపురంలో మంగళవరాం నిరసన కార్యక్రమం చేపట్టారు. వైసిపి అధ్యక్షులు వైఎస్. జగన్ ఆదేశాల మేరకు వైసిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షుడు టిజె.సుధాకర్ బాబు, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను చెయ్యొద్దు అంటూ ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈదరపల్లి వంతెన వద్ద ఉన్న అంబే ద్కర్ విగ్రహం వద్ద కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా వైసిపి ఎస్‌సి నాయకులు, కార్యకర్తలు శాంతియుతం గా నిరసిన తెలిపారు. కార్యక్రమం లో జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు గొల్లపల్లి డేవిడ్, రాజోలు వైసిపి కో-ఆర్డినేటర్ గొల్ల పల్లి సూర్యరావు, పి.గన్నవరం కో-ఆర్డి నేటర్ గన్న వరపు శ్రీనివాసరావు, ఎంఎల్‌సి బొమ్మి ఇశ్రాయేలు, జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ రావు , మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరి దేవి, జడ్‌పిటిసి పందిరి శ్రీహరి, వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ ఉండ్రు బాబ్జి, ముమ్మిడివరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ కమిడి ప్రవీణ్, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్య దర్శి సరెళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు చెల్లిబోయిన శ్రీను, ఉప్పలగుప్తం వైసిపి మండల అధ్య క్షులు బద్రి బాబ్జి మద్దతు తెలిపారు.

మామిడికుదురు: వైద్య కళాశాలల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని రాజోలు నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు కొల్లా బత్తుల అశోక్ కుమార్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఎస్‌సి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం వైసిపి నేత కటకం శెట్టి ఆదిత్య ఇంటి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. వైద్య విద్యను ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు దూరం చేసేందుకే ప్రభుత్వం ప్రయివేటీకరణ నిర్ణయం తీసుకుందన్నారు దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని లేని పక్షంలో ఉద్య మాన్ని తీవ్రతరం చేస్తామన్నారు మామిడి కుదురు నుంచి ర్యాలీగా అమలాపురం నిరసన కార్యక్రమానికి తరలివెళ్లారు ఈ ర్యాలీలో కొల్లా బత్తుల చిట్టిబాబు, ఉచ్చుల మోహన్, తాడి సహదేవ్, భూపతి మహేంద్ర, కుసుమ శ్రీధర్, కుసుమ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు

మామిడికుదురు వైసిపి ఎస్‌సి సెల్ నిరసన

మున్సిపాలిటీలో చెత్త తొలగింపునకు చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపాలిటీలో పేరుకుపోయిన చెత్త తొలగింపునకు చర్యలు చేపట్టారు. పారిశుధ్య పనులపై అధికారులు దష్టి సారించారు. మున్సిపాలిటీ అభివద్ధి పనుల్లో వెనకంజలో ఉండటంతో పాటు పారిశుధ్య నిర్వహ ణలో నాలుగో స్థానంలో నిలవడంతో అధికారులు ఈ మేరకు పెరిగిపోయిన చెత్త ను ఎప్పటికప్పుడు తొలగించాలనిఖాళీ స్థలాల్లో స్థలాల యజ మానులు చెత్త లేకుండా చూసుకోవాలని లేదంటే మున్సిపల్ అధికారులు చెత్తను తొలగించి దానికి అయిన మొత్తం ఖర్చును యజమానుల వద్ద వసూలు చేస్తారని ఈ సందర్భంగా కమిషనర్ రాజు తెలిపారు. మంగళవారం10వ వార్డులో పేరుకుపోయిన చెత్తను పోస్టల్ శాఖ వారితో కలిపి కమిషనర్ పర్యవేక్షణలో పారిశుధ్య సిబ్బంది జెసిబి సాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజుతోపాటు పోస్టల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సత్యం ఫౌండేషన్‌కు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - రామచంద్రపురం

నియోజకవర్గంలో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌కు కె.గంగవరం మండల సొసైటీ అధ్యక్షులు నేమాని సత్యనారాయణ రూ.1 లక్ష విరాళం గా అందజేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 125 మందికి పైగా నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకొని వాళ్లకు నచ్చిన కళాశాలలో చదివిస్తు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించే నిమిత్తం కుట్టు మిషన్ శిక్షణ, బ్యూటీషియన్ కోర్సు, ఎంబ్రాయిడరీ కోర్సు, గృహ ఉత్పత్తుల తయారీ, వంటి శిక్షణలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ రూ.లక్ష చెక్కును అందించారు. సామాజిక బాధ్యతగా ఫౌండేషన్ చెక్కు అందించిన దాతను సత్యం ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కె.గంగవరం మండల అధ్యక్షులు చిర్రా రాజకుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


వాసంశెట్టి సత్యంకు చెక్కు అందిస్తున్న సత్యనారాయణ

మంచినీరు పట్టుకుంటున్న మహిళలు

వాసాలరేవులో తాగునీటి సరఫరా పునరుద్ధరణ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - రామచంద్రపురం

తాగునీటి కటకట అనే శీర్షిక ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు గ్రామపంచాయతీ కార్యదర్శి కె.సత్యనారాయణ స్పందించారు. ఈ మేరకు వాటర్ ట్యాంకును శుభ్రపరిచి పైపులైన్లను పునరుద్ధరించామని ఆయన ప్రజాశక్తికి మంగళవారం వివరించారు. ప్రస్తుతం వాసాలరేవులో మంచి నీరు సరఫరా కొనసాగుతుందన్నారు. దంగేరు వాటర్ స్కీమ్‌కు మెయింటెనెన్స్ నిమిత్తం చేయాల్సిన పనులు, చెరువులో నీటిలభ్యత పెరగకపోవడంతోనే సమస్య ఏర్పడిందని ఆయన వివరించారు. వారం రోజులుగా మంచినీరు అందక ఇక్కట్లు పడిన విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చి సమస్య పరిష్కారాన్ని కషి చేసిన ప్రజాశక్తి దినపత్రికకు వాసాల రేవు గ్రామస్తులు, దంగేరు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ర్యాలీ లో పాల్గొన్న సర్పంచ్ వరప్రసాదరావు

హెచ్ఐవి నిర్మూలనకు అందరూ సహకరించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

హెచ్ఐవి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ లంక వరప్రసాదరావు అన్నారు. మండలంలోని మూలస్థాన అగ్రహారంలో ఆయన అధ్యక్షతన హెచ్ఐవి నిర్మూలన కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించి, అవగాహనా ర్యాలీ చేశారు. ముందుగా వారందరి చేత హెచ్ఐవి మహమ్మారి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని వైద్య బృందం సూచించారు. కార్యక్రమంలో నేతలు గానుగుల చిన్న, వెత్సా సుబ్బారావు, హెల్త్ విస్తరణ అధికారి కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సూర్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్లు శివ ప్రసాద్, ఆర్.బి.మణి, ఎమ్మెల్హెచ్పిలు హెలీనా రాణి, చంద్ర జ్యోతి, కిరణ్, అచ్చమణి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పి.గన్నవరం

పి.గన్నవరం సెంటర్‌లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నల్గొండ జిల్లాకు చెందిన షేక్ నాగూర్ మీరా (50) స్థానికంగా నివాసం ఉంటూ దుకాణాలకు నిమ్మకాయలు కడుతూ సాంబ్రాణి వేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం యథా విధిగా సైకిల్‌పై తన పని నిమిత్తం వెళ్తుండగా స్థానిక మెయిన్ సెంటర్‌లో వెనుక నుంచి లారీ వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్‌ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.శివకృష్ణ తెలిపారు.

పిచ్చికుక్క స్వైర విహారం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలీ గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేస్తుంది. గత 10 రోజులుగా ఆ పిచ్చికుక్క సుమారు 20 మందిపై దాడి చేసి గాయపర్చింది. సోమవారం సాయంత్రం రెండేళ్ల బాలునిపై దాడి చేసి గాయపర్చింది. దీంతో ఆ బాలుడిని పిహెచ్‌సికి తరలించారు. అయితే వైద్యులు సమ్మెలో ఉండటంతో సిబ్బంది ప్రాథమిక వైద్యాన్ని అందించారు. ఇదిలావుండగా గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. ఏ సమయంలో ఎటు నుంచి వచ్చి దాడి చేస్తుందో అన్న ఆందోళన గ్రామస్తుల్లో నెలకొంది.

బాధితులకు చెక్‌ను అందిస్తున్న ఎంఎల్ఎ అయితాబత్తుల

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి - అమలాపురం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే అమలాపురం నియోజకవర్గంలో 331 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి నుంచి రూ.2.73 కోట్ల ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు చేతుల మీదుగా అందించారు. మంగళవారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం నందు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంఎల్ఎ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

పొడగట్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు

ఆరోగ్యం కోసం జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - రావులపాలెం

మహిళలను సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా జాగ్రత్తలు పాటించాలని ఎస్ఎంసి ఛైర్మన్ జాలాది సహదేవుడు, హెల్త్ సూపర్ వైజర్ బి సత్యనారాయణ అన్నారు. మంగళవారం, పొడగట్లపల్లి జనిపిరెడ్డి వారిపాలెం హెల్త్ క్లినిక్ సెంటర్‌లో బిహెచ్‌వివి.సత్యనారాయణ అధ్యక్షతన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అల్లూరి క్రష్ణంరాజు, గోపిశెట్టి సత్తిపండు, గోపిశెట్టి రామచంద్రుడు, జాలాది సహదేవుడు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో గర్భిణులు, బాలింతలకువైద్య పరీక్షలు చేశారు. అంగన్‌వాడీలు సమకూర్చిన పౌష్టికాహారాన్ని, కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కె.ఇందిర, ఎఎన్ఎం ఎన్.అనసూయ, ఎంఎల్‌హెచ్‌పి జె. కిరణ్ బేడీ, పి.ప్రమీల, ఎంపిటిసి సభ్యులు కలిగినీడి సత్యవతి రాజయ్య, సఖినాల నాగజ్యోతి గణపతి, వార్డు సభ్యులు కంచర్ల జయరామకృష్ణ, పులగం ప్రసన్న, మాజీ సర్పంచ్ కుడుపూడి వెంకటేశ్వర్లు, నాయకులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సహకార సొసైటీల ద్వారా అందిస్తున్న పంట రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార సొసైటీ అధ్యక్షుడు ఆకేటి శ్రీనివాస్(పెద్ద) అన్నారు. భీమనపల్లి పిఎసిఎస్ కార్యాలయంలో మంగళవారం సొసైటీ అధ్యక్షులు పెద్ద అధ్యక్షతన రైతులతో సర్వజన మహాసభ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో రైతులు తీసుకున్న రుణాల బకాయిలు పెరిగిపోయాయని వాటి ని చెల్లించి సహకార సొసైటీల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సభ్యులు బేసే గోపికృష్ణ, కోలపల్లి పుల్లయ్య, చీకట్ల సత్తిబాబు, వరదా శ్రీరామ చంద్ర మూర్తి, పోలిశెట్టి వెంకటేశ్వరరావు, ముత్యాల పల్లంరాజు, యాళ్ళ సత్తి బాబు, నందికం తమ్మారావు, సంఘ సిఇఒ పోలిశెట్టి దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

భీమనపల్లి సహకార సొసైటీలో సర్వజన మహాసభ

చేనేత బకాయిలు తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర శ్రీ గణపతి చేనేత సహకార సంఘానికి ప్రభుత్వం నుంచి రావలసిన రూ.3.85 కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం సభ్యులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు మూడు రోజులుగా చేనేత సహకార సంఘం వద్ద కొనసాగు తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం గత ఏడాది సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన నేతన్నకు ఏడాదికి రూ.25 వేల సాయం, 200 వందలు యూ నిట్లు వరకు ఉచిత విద్యుత్ సరఫరా హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు చేనేత సహకార సంఘానికి న్యాయబద్ధంగా రావలసిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, వైస్ ఎంపిపి గుణ్ణం భాను ప్రసాద్, వైసిపి మండల అధ్యక్షుడు గూటం సత్యనారాయణ, పేరబత్తుల రామకృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

చేనేత కార్మికుల దీక్షకు ఎంఎల్‌సి తోట సంఘీభావం

నేటి నుంచి సబ్‌డివిజన్ పరిధిలో సెక్షన్ 30

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అమలాపురం టౌన్, అల్లవరం, అమలాపురం రూరల్, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన పోలీస్ స్టేషన్ల పరిధిలో అక్టోబర్ 1 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు అమల్లో ఉంటుందని అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటి ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమా వేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి నిర్వహించడానికి వీలు లేదన్నారు. అటువంటివి జరపడానికి అమలాపురం పోలీసు సబ్ డివిజన్ ఎస్‌డిపిఒ వద్ద ముందుగా అనుమతి పొందవలసి ఉంటుం దని డిఎస్‌పి ప్రసాద్ తెలిపారు.

పత్రికా ప్రకటన

ది.వి.27-09-2025వ తేదీన గంటి నుండి కొత్తపేట వెళ్లే మార్గంలో 405/10-7-2002 అనే నెంబర్ గల నా పెన్షన్ వెరిఫికేషన్ ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయింది. ఎవరికన్నా దొరికితే ఈ క్రింది అడ్రస్‌కు తెలియపరచండి

సాక రాజేశ్వరి
భర్త సంజీవ రావు
గంటి, కొత్తపేట మండలం
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్.8500199533

ఒరిజినల్ దస్తావేజు పోయినది

తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారం గ్రామకాపురస్తురాలు కొండేపర్తి కోట సత్యవతి w/o వీర నాగులుకు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం.4186/2010 ది.12-08-2010 నిడదవోలు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన సర్వే నెం.183-2యం.47సెంట్లు దస్తావేజు ది.24-09-2025వ, తేదీన కానూరు అగ్రహారం గ్రామం నుండి కానురు సోసైటీ లోను నిమిత్తం వెళ్ళుచుండగా కానూరు అగ్రహారం రోడ్డులో ఒరిజినల్ దస్తావేజులు పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల ఈ నెంబరుకు తెలియజేయ వలసిందిగా కోరుచున్నాను.

కొండేపర్తి కోట సత్యవతి
W/o వీరనాగులు
కానూరు అగ్రహారం గ్రామం ,పెరవలి మండలం
తూర్పుగోదావరి జిల్లా ఫోన్ నెం-8309015061

డాక్యుమెంట్ పడిపోయినది

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం గొంది గ్రామానికి చెందిన నక్కా బాలసుందర రావు S/o వెంకటరెడ్డి కు చెందిన భూమి కు సంబంధించిన డాక్యుమెంట్ పడిపోయినది. డాక్యుమెంట్ నెంబర్686/2001. ది 10-08-2025 న తేదీన సఖినేటిపల్లి సెంటర్లో జిరాక్స్ తీయించుకొని గొంది గ్రామం లోని ఇంటికి తిరిగి వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయింది. డాక్యుమెంట్ దొరికిన వారు క్రింది అడ్రస్ కు అందజేయగలరు.

నక్కా బాలసుందర రావు
S/o వెంకట రెడ్డి, Do.No 2-202
గొంది గ్రామం, సఖినేటిపల్లి మండలం

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
EP.27/2024 O.S.No:392/2019
(1st Addl. Junior Civil Judge, Tanuku)

Between :
జడ్డు సత్యనారాయణ ...డి. హెచ్. ఆర్./వాది
Vs.
కురసాల మోహన విశ్వనాథ్ ...జె.డి.ఆర్.,/ప్రతివాది

టు :
కురసాల మోహన విశ్వనాథ్, తండ్రి : నరసింహారావు, డోరు నెం.బి-7, 2వ అంతస్థు, మై హోమ్ ఫ్లోరా, హెచ్.పి.గ్యాస్ గోడౌన్ దగ్గర, కర్రావారి సావరం, ఉండ్రాజవరం మండలము, తూ.గో.జిల్లా

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్. అయ్యి ఉన్నారు. దావాలో ప్రతివాది అయ్యి ఉన్నారు. జె.డి.ఆర్. అయిన మీకు ఎన్నిసార్లు ఆర్డరు 21 రూలు 64 టు 66 సేల్ నోటీసులు కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారా వంపించుచున్ననూ మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనకుండా avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారము సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా శ్రీ కోర్టు వారు ఎదుట ది.07-10-2025వ తేదీన ఉదయం గం.10-30 ని.లకు మీరు స్వయంగా గాని మీ తరుపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని యెడల మీకు వరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
గంధం నరసింహారావు, B.A., BL.
వి.(జి.) బంగారు లక్ష్మి, న్యాయవాదులు,
స్థలం : కొవ్వూరు కొవ్వూరు, తూ.గో.జిల్లా
తేది.: 26-09-2025 సెల్ నెం.: 94403 82780

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి మరియు సెషన్సు కోర్టు కాకినాడ
I.A.No. 646/2024, CMA No.12/2018

Between :
Gadiraju Suryanarayana Raju ...Appellent/Petitioner
and
Karri Ramalinga Reddy (Died) and Another ...Respondents/Defendants
1) Karri Ramalinga Reddy (Died)
2) Karri Venkata Krishna Reddy, S/o. Ramalinga Reddy, Age 40 years, R/o. Pedapudi Mandal, (Rep by his power of Attorney Holder Karri Syam Sundar Reddy)

పై నెంబరు నోటీసులో అప్పీలు Restore చేయడం దాఖలు చెయ్యడంలో అయిన ఆలస్యపు రోజులు 305 రోజులుకు గాను మీకు I.A.No.646/2024 CMA No.12/2018 లలో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషను **ది. 15-10-2025** లకు వాయిదా అయి ఉన్నది. కావున 2వ రెస్పాండెంటు అయిన మీరు పై తేదిన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
అద్దేపల్లి మురళీధర్, అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.29-09-2025 సెల్: 9849170270

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
A.S.No.171of 2023

Between:-
Vemuri Suryanarayana Murthy S/o Venkata Sri Rama Chandra Murthy, Aged 46 years, Employee, R/o D.No.2-35-18, Nellimarala Vari Street, Perrajupeta, Kakinada, Now residing at D.No.6-166, Plot No.8612, Repaka Gardens, Thimmapuram, East Godavari District ...**Appellant**
And
1. "Chinthaluri Venkata Rama Rao, and 10 others ...**Respondents**
To
2. Medisetti Dhana Lakshmi, W/o Naga Babu, Aged 36 years, Hindu, Housewife, R/o D.No.1-15/1, Near Ramalayam, Valasapakala, Kakinada Rural Mandal.
7. Ganapathiraju Butchi Appala Raju, S/o Late Raghunadh Raju, Aged 50 years, Kshatriya, R/o D.No.2-51-1, 100, Bhaskara Nagar, Kakinada.
8. Gurram Venkata Surendra Rao, S/o Surya Rao, Aged 41 years, Hindu, R/o D.No.7-2-32, Pallapu Veedhi, Pithapuram.

PUBLICATION NOTICE

Whereas in the above Appeal Suit, notices were ordered to be served on the respondents. Despite repeated attempts, respondents "No.2,7and 8 have intentionally avoided service of summons and are not appearing before this Hon'ble Court.
Hence, it is hereby notified that the said respondents are directed to appear either in person or through their counsel before the Hon'ble VI Additional District Court, Kakinada, on **08-10-2025 at 10:30 A.M.**
Failing which, the Hon'ble Court will proceed with the matter *ex parte and continue the case accordance with law.
Given under the orders of the Hon'ble Court.

V.K.S.BHASKARA SASTRY
Advocate, Amalapuram
Cell.8121550987

ప్రకటన

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామం డోర్ నెంబర్ 3-24 వాస్తవ్యులు లేటు రావి సత్యనారా యణమూర్తి గారి కుమారుడు రావి ఆంజనేయులు అను నేను యావన్మందికి పత్రికా ముఖంగా తెలియపరుస్తున్న ప్రకటన.
నాకు రావి వెంకట మణికంఠ ఈశ్వర్ అని 29 సంవత్సరములు వయస్సు గల ఒక కుమారుడు ఉన్నాడు . సుమారుగా గత సంవత్సరం నుండి నాతో మా కుటుంబ సభ్యులతో గొడవపడి ఆర్థికంగా మమ్మల్ని నష్టపరచి మా నుండి బయటకు వెళ్లిపోయినాడు . ఇతను ఎక్కడ ఉన్నాడు ఎక్కడికి వెళ్ళినాడు మాకు తెలియని పరిస్థితి కానా ఎవరైనా ఇతనితో ఏ విధమైన లావాదేవీలు గాని ఆర్థిక లావాదేవీలు గాని మరియు ఇతర ఏ విధమైన లావాదేవీలు జరిపిన నాకు గాని మా కుటుంబ సభ్యులకు గానీ ఏ విధమైన సంబంధం లేదని , దేనికి కూడా మేము జవాబుదారీ కాదని అలాగే ఎవరికి కూడా మేము జవాబు దారి కాదని ఇందుమూలకంగా యావన్మందికి తెలియపరు స్తున్నాము.

రావి ఆంజనేయులు
ఫోన్ నెంబర్ 9505583999

శ్మశానంలో కనీస సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని అంబిక పల్లి అగ్రహారంలో శ్మశానానికి రోడ్డు సదుపాయం కనీస వసతులు లేకపోవడంతో గ్రామస్తులు మెయిన్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఎన్నో ఏళ్లుగా శ్మశానం సమస్య పరిష్కరించకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకుని శ్మశానం సమస్యపై వెంటనే స్పందించిన ఎస్ఐ నాగేశ్వరరావు నిరసనకారులతో మాట్లాడారు .సమస్యను పరిష్కరింప చేస్తామని చెప్పి రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న అగ్రహారం వాసుల ఆందోళన వెంటనే విరమింపజేశారు. సమస్యపై బుధవారం పోలీస్ స్టేషన్లో చర్చకు రమ్మని పిలిచారు. దీంతో గ్రామస్తులు మెయిన్ రోడ్ పై చేస్తున్న ఆందోళన విరమించారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న స్మశాన సమస్య పరిష్కరించాలని అగ్రహారం గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ సూరిబాబు

రైతుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - అంబాజీపేట

రైతుల సంక్షేమాని కృషి చేస్తూ, వారి అభ్యున్నతికి సహకారం అందిస్తామని సొసైటీ చైర్ పర్సన్ అరిగెల సూరిబాబు అన్నారు. అంబాజీపేట సొసైటి మహాజన సభ సమావేశం సొసైటీ చైర్ పర్సన్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. సొసైటీ సిఈఓ కుంపట్ల అయ్యప్ప నాయుడు సంఘ జమా ఖర్చులను సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. పలువురు రైతులు మాట్లాడుతూ సకాలంలో చెల్లించిన రుణాలకు సంబందించిన రాయితీలు అందడంలేదని దీనివలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయాధికారి కె.ధర్మ ప్రసాద్ మాట్లాడుతూ ట్రాక్టర్ విడిభాగలపై జిఎస్‌టి తగ్గింపు వివరాలను వివరించారు. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర బిసి కార్పొ రేషన్ డైరెక్టర్ బొంతు పెద బాబు, రైతు సంఘ నాయకులు ము త్యాల జమ్మీ లు, సర్పంచ్‌లు నాగాబత్తుల శాంతకుమారి, మద్దింశెట్టి దొరబాబు, ఎఎమ్‌సి వైస్ ఛైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, ఎంపిటిసి సభ్యురాలు వడ్లమాని పద్మావతి, అరిగెల బల రామ మూర్తి, గూడాల ఫణి, ఛైర్ పర్సన్‌లు, రైతులు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ తుని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 134 / 2025

బిట్వీన్:
బొత్స క్రిష్ణ . . . వాది
మరియు:
గాడి నూకరాజు . . . ప్రతివాది
టు:
గాడి నూకరాజు, తండ్రి అచ్చియ్య వ. 47 సం॥లు, హిందూ, వ్యవసాయం డో.నెం. 3-98, మునసబుగారి వీధి, కమతం మల్లవరం గ్రామం, కోటనందూరు మండలం, తుని కోర్ట్ లిమిట్స్

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు వంపినవ్పటికిన్ని మీరు కావాలని తీసుకొనియుండలేదు. కావున మీరు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట **ది. 28-10-2025వ తేదీన ఉదయం 10-30 ని॥లకు** హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము చేయుబడును.

(శ్రీకోర్టు వారు ఉత్తర్వుల మేరకు)
శ్రీ యాళ్ల బదరీనారాయణమూర్తి
అడ్వకేట్, తుని.
సెల్: 9848478849

ప్రకటన
మహారాజశ్రీ తుని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 200 / 2023

బిట్వీన్:
అన్నంరెడ్డి సత్తిబాబు . . . వాది
మరియు:
బంగారు శ్రీనివాసరావు . . . ప్రతివాది
టు:
బంగారు శ్రీనివాసరావు, తండ్రి (లేటు) నూకరాజు, వ.44 సం॥లు హిందూ, వ్యాపారం, డో.నెం.5-81 అప్పలరాజుపేట, H/o. సూరవురాజుపేట కోటనందూరు మండలం, తుని కోర్ట్ లిమిట్స్

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు వంపినవ్పటికిన్ని మీరు కావాలని తీసుకొనియుండలేదు. కావున మీరు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట **ది. 27-10-2025వ తేదీన ఉదయం 10-30 ని॥లకు** హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము చేయుబడును.

(శ్రీకోర్టు వారు ఉత్తర్వుల మేరకు)
శ్రీ యాళ్ల బదరీనారాయణమూర్తి
అడ్వకేట్, తుని.
సెల్: 9848478849

IN THE COURT OF III ADDITIONAL SENIOR CIVIL JUDGE, KAKINADA
E.P.No.24/2025 in O.S. No. 376/2013

Between :
Smt.Vinjamuri Ratnavathi and 3 Others ...Decree Holder's
and
1) Nakka Venkatarao (Died) ,
2) Nakka Nageswararao, S/o. Veerraju, Goddatipalem, D.No.2-49, Near Ramalayam, Hindu, Cultivation, aged 60 years, Z.Bhavaram P.O. Karapa Mandal.
3) Nakka Padmavathi (Died) & 4 Others ...Judgement Debtors

పై నంబర్ E.P.No.24/25 In O.S.No.376/2013 లో కోర్టు వారి ఆర్డర్ ప్రకారము 2nd and 4th - 7th JDr's (ప్రతివాదులు) అయిన Nakka Nageswararao, Smt.Nakka Veera Lakshmi, Nakka Nagababu, Nakka Sathibabu and Smt.Velugubantla Lova Lakshmi చాలా పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ వారు అందుకోనక పోవుట వలన వారికి ఈ పేపరు ద్వారా పై కేను **ది.13-10-2025 తేదీన** వాయిదా ఉన్నదని తెలియపరచడమైనది. కావున మీరు 2,4,5,6 & 7 JDr's/ప్రతివాదులు **ది.13-10-2025న 10.30 నిమిషములకు** మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టులో హాజరై పై కేసులో ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షముందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వక్కలంక సత్యనారాయణమూర్తి
M(T).రాజశ్రీ, T.S. రత్నాకర్, అడ్వకేట్స్,
డో.నెం.7-9-29/a, సాంబమూర్తి వీధి,
రామారావుపేట, కాకినాడ.సెల్: 98490 12112

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో కాకినాడ
E.P.No.54/2022 in O.S.No.395/2015

Between :
Medapati Veera Raghava Reddy ...Decree Holder
and
1) Shaik Jani (Died)
2) Shaik Asif and 3 others ...Judgement Debtors
3 JDR : Shaik Amdili
4 JDR : Shaik Bahadoor

పై నంబర్ వాద్యములో కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఎన్ని పరియాయములు E.P.No.54/2022 లో ఆర్డర్ 21 రూల్ 64 సి.పి.సి నోటీసులను పంపినప్పటికీ మీకు అనగా JDr's 3 Shaik Amdili and 4 Shaik Bahadoorకి అమలు జరగనందున, కోర్టు వారి ఆర్డర్ ప్రకారము మీకు ఈ పేపర్ ద్వారా పై వాజ్యము **ది.28-10-2025 సం॥రం తేదీన వాయిదా** వున్నదని మీకు తెలియ పరచడమైనది, కావున ఆ రోజున **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియ పరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షముందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వక్కలంక సత్యనారాయణమూర్తి
M(T).రాజశ్రీ, T.S. రత్నాకర్, అడ్వకేట్స్,
డో.నెం.7-9-29/a, సాంబమూర్తి వీధి,
రామారావుపేట, కాకినాడ.సెల్: 98490 12112

IN THE COURT OF THE IVTH ADDL. DISTRICT & SESSIONS JUDGE : KAKINADA
I.A.No. 1099/2024, AS.No.146/2018

Between :
Nuvvula Venkata Raju ...Appellent
and
Lanka Pranava Swaroop Kumar Patrudu and Others ...Respondents
R4) Lanka Bhagya Rekha, W/o. (Late) Vijaya Krishna Patrudu, Age 68 years, House wife, D.No.10-98, R/o. Lanka Patrudu Residency, Flat No.601, Indrapalem, Kakianda Rural, Kakianda District.

పై నెంబరు అప్పీలులో మీరు 3వ రెస్పాండెంటు వారికి వారసులు అయి ఉన్నారు గాన, మీకు సదరు నోటీసులు కోర్టుద్వారాన్నూ, పోస్టులు ద్వారాన్నూ, ఎన్నిసార్లు పంపినా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. మీ హాజరు నిమిత్తం కోర్టు వారు **ది.14-10-2025 సం॥నకు** వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
అద్దేపల్లి మురళీధర్, అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.29-09-2025 సెల్: 9849170270

IN THE COURT OF THE IVTH ADDL. DISTRICT & SESSIONS JUDGE : KAKINADA
I.A.No. 1100/2024, AS.No.146/2018

Between :
Nuvvula Venkata Raju ...Appellent
and
Lanka Pranava Swaroop Kumar Patrudu and Others ...Respondents
R4) Lanka Bhagya Rekha, W/o. (Late) Vijaya Krishna Patrudu, Age 68 years, House wife, D.No.10-98, R/o. Lanka Patrudu Residency, Flat No.601, Indrapalem, Kakianda Rural, Kakianda District.

పై నెంబరు అప్పీలులో మీరు 3వ రెస్పాండెంటు వారికి వారసులు అయి ఉన్నారు గాన, మీకు సదరు నోటీసులు కోర్టుద్వారాన్నూ, పోస్టులు ద్వారాన్నూ, ఎన్నిసార్లు పంపినా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. మీ హాజరు నిమిత్తం కోర్టు వారు **ది.14-10-2025 సం॥నకు** వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
అద్దేపల్లి మురళీధర్, అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.29-09-2025 సెల్: 9849170270

In the Court of the III Additional Senior Civil Judge at Kakinada
H.M.O.P. No. 102/2025

Between:
Smt. Anasuri (Kopparthi) Manikyamba ***...Petitioner***
AND
Anasuri Mani Kumar ***...Respondent***
To:
Anasuri Mani Kumar, S/o. Ganga Raju, Hindu, aged 26 years, Business, R/o. Nakkala Y.Savaram, Peddapurapadu Village, Karapa Mandal, Kakinada District.

పై నెంబరు కేసులో పిటీషనరు తన భర్త అయిన మీపై విడాకులు కోరుతూ పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు కేసులో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 16-10-2025 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పితాని శ్రీనివాసరావు, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9440614459

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. 345/2010

Between:
శ్రీమతి వారణాసి వెంకట సూర్యప్రభ మరియు వగైరాలు **-వాదులు**
AND
శ్రీమతి మలాది భానుమతి మరియు వగైరాలు **-ప్రతివాదులు**

D-11 / 11వ ప్రతివాది: ద్వారా వెంకట శ్రీనివాస్, S/o. లేటు సత్యనారాయణ, పురుషుడు, 54 సం॥లు, ఎంప్లాయి, వాడపల్లి గ్రామం, కొవ్వూరు మండలం.

D-12 / 12వ ప్రతివాది: ద్వారా వెంకటరత్నం, S/o. లేటు సత్యనారాయణ, ఫ్లాట్ నెం.204, వెంకటేశ్వరా కాలనీ, నెల్లూరు, నెల్లూరు జిల్లా.

D-13 / 13వ ప్రతివాది: నీలం నారాయణమ్మ, W/o. శ్రీనివాస్, డో.నెం. 4-17/30, మిలటరీ కాలనీ, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా.

ప్రకటన

పై నెంబరు దావా నందు ప్రతివాదులు అయిన D11, D12, D13 అయిన మీకు ఎన్నిసార్లు రిజిష్టర్డు పోస్టు ద్వారాను, కోర్టు వారి ద్వారాను దావా సమన్లు పంపించినప్పటికి మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకముగా రిటర్న్ చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా D11, D12, D13 ప్రతివాదులు అయిన మీరు **ది. 10-10-2025వ తేదీన ఉదయం 10.30 ని॥** లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు ద్వారాగా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియచేయగలరు. అట్లు కాని పక్షమున మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.వి.సుబ్బారావు
కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
ది.22-9-25 సెల్: 9440330449

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
గార్డియన్ ఒ.పి. నెం. 64/2025

Between:
పిటీషనర్లు: 1. కంకిపాటి లక్ష్మణతేజ
2. కంకిపాటి తేజస్విని
1, 2 పిటీషనర్లు మైనర్లు అయినందున గార్డియన్ తండ్రి 3వ పిటీషనరు కంకిపాటి ప్రసాద్
3. కంకిపాటి ప్రసాద్
మరియు
రెస్పాండెంట్లు: ఎవరు లేరు

పైన పేర్కొన్న 1, 2 పిటీషనర్లు మైనర్లు అయినందున తండ్రి అయిన 3వ పిటీషనరు కంకిపాటి ప్రసాద్‌ను గార్డియన్‌గా అపాయింట్ చేయించి ఇందలి మైనర్లు అయిన 1. కంకిపాటి లక్ష్మణ తేజ చెందిన పిటీషను షెడ్యూల్ దాఖలా 1వ ఐటమ్ అనగా అమలాపురం గ్రామం తాలూకా రి.స. నెం. 155/1ఎ లో యింకనూ విభజన గాని, 1/16 వంతు 21.82 చదరపు గజములు అందలి ఇంకనూ నెంబరు కాని ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ షాపు మరియు (2వ పిటిషనర్ కంకిపాటి తేజస్విని చెందిన 2వ ఐటమ్ అనగా అమలాపురం గ్రామం తాలూకు రి.స. నెం. 155/1ఎ లో యింకనూ విభజన గాని 1/16 వంతు 21.82 చ॥గ॥ అందలి ఇంకనూ నెంబరు కాని ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ షాపు సదరు మైనర్లు అయిన 1, 2 పిటీషనర్లు యొక్క విద్యాభివృద్ధి, సంరక్షణ, పోషణ వగైరాల నిమిత్తం విక్రయించుటకు అనుమతి కోరుచూ పై నెంబరు పిటీషను దాఖలు చేసి యున్నందున అందులకు ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల మైనరు సంరక్షణ నిమిత్తం పై కోర్టులో **ది. 24-10-2025 సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరై స్వయంగా గాని, వకీలు ద్వారా గాని తెలియపర్చుకొనవచ్చును.

క్రయాస్తి వివరము: ఐటమ్ నెం.1:
తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం మండలం, అమలాపురం మున్సిపాల్టీకి చెందిన అమలాపురం శ్రీ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు ఏరియాలో చేరిన, అమలాపురం గ్రామం తాలూకు జిరాయితీ మెరక పల్లం రివిజన్ సర్వే నెం. 155/1ఎ రులో పూరాయ. 0.80ట్లులో చ॥గ॥ 554.2లులో చ॥గ॥ 349.19లు కు చ॥మీ॥ 291.96ర్లు స్థలము, అందు డోర్ నెంబరు లేని గ్రౌండ్ ఫ్లోర్ నందలి ఆర్.సి.సి. బిల్డింగునందు పడమర వైపు చ॥అ॥ 228.23లు గాగల ఒక షాపు, సదరు మొత్తం చ॥గ॥ 349.19లు స్థలమునందు అనిర్ధిష్టం 1/16 వంతు చ॥గ॥ 21.82లుకు చ॥మీ॥ 18.24 ర్లు స్థలము, సదరు మొత్తం స్థలమునకు హద్దులు.
తూర్పు: M/s. ధనవర్ష ముట్యువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ త్రిఫ్ట్ సొసైటీ తాలూకు స్థలము. **దక్షిణం:** 25 అడుగులు వెడల్పు గల రోడ్డు. **పడమర:** కెనాల్ రోడ్డు. **ఉత్తరం:** జయను వీర వెంకట బాల గణేష్, గుర్రింక నాగమణి గార్ల స్థలము.
యావత్తు ఈజిమెంటు హక్కులతో సహా.
అమలాపురం SRO వాల్యూ: రూ. 7,32,480/-

క్రయాస్తి వివరము: ఐటమ్ నెం.2:
తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం మండలం, అమలాపురం మున్సిపాల్టీకి చెందిన అమలాపురం శ్రీ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు ఏరియాలో చేరిన, అమలాపురం గ్రామం తాలూకు జిరాయితీ మెరక పల్లం రివిజన్ సర్వే నెం. 155/1ఎ రులో పూరాయ. 0.80ట్లులో చ॥గ॥ 554.2లులో చ॥గ॥ 349.19లుకు చ॥మీ॥ 291.96ర్లు స్థలము, అందు డోర్ నెంబరు లేని గ్రౌండ్ ఫ్లోర్ నందలి ఆర్.సి.సి. బిల్డింగునందు పడమర వాయువ్యం వైపు చ॥అ॥ 228.23లు గాగల ఒక షాపు, సదరు మొత్తం చ॥గ॥ 349.19లు స్థలమునందు అనిర్ధిష్టం 1/16 వంతు చ॥గ॥ 21.82లుకు చ॥మీ॥ 18.24 ర్లు స్థలము, సదరు మొత్తం స్థలమునకు హద్దులు.
తూర్పు: M/s. ధనవర్ష ముట్యువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ త్రిఫ్ట్ సొసైటీ తాలూకు స్థలము. **దక్షిణం:** 25 అడుగులు వెడల్పు గల రోడ్డు. **పడమర:** కెనాల్ రోడ్డు. **ఉత్తరం:** జయను వీర వెంకట బాల గణేష్, గుర్రింక నాగమణి గార్ల స్థలము.
యావత్తు ఈజిమెంటు హక్కులతో సహా.
అమలాపురం SRO వాల్యూ: రూ. 7,32,480/-

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
అమలాపురం **కె.రాజీవ్,** అడ్వకేట్
ది.30-09-2025 సెల్: 9849678555

PUBLICATION
INTHE COURT OF THE HON'BLE CIVIL JUDGE SENIOR DIVISION AMALAPURAM
OS No 44 of 2024

Between:-
Medisetti Venkata Narasimha Rao & others **...Plaintiffs**
Vs
Gade Janaki, W/o. Purnachandra Prabhu Rep by GPA holder Gade Purnachandra Prabhu D.No 12B-7-397/157/101Surya Palace, Sanjeevireddi Nagar, Hyderabad **...defendants**

The above named plaintiff has instituted the above suit against you and the same stands posted to **16-10-2025 at 10.30 A M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

(by the orders of the Hon'ble court)
D.V.V.S.Murthy
Amalapuram Advocate, Amalapuram
Dt.27-09-2025 Cell.9848344577

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 231/2016

Between:
శ్రీమతి మద్దుకూరి సూర్యకాంతం, వగైరా **-వాదులు**
మరియు
ది డిస్ట్రిక్ట్ కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు, వగైరా **-ప్రతివాదులు**
To:
8, 9 మరియు 10వ ప్రతివాదులు:
8) కొండేపాటి చిట్టి రాణి, భర్త: లేటు నాగేశ్వరరావు, పెద్దాపురం, గోపాలపురం మండలం.
9) కొండేపాటి వరప్రసాద్, తండ్రి: లేటు నాగేశ్వరరావు, పెద్దాపురం, గోపాలపురం మండలం.
10) కొమ్మారెడ్డి ఉమా మహేశ్వరి, భర్త: రామ్మోహన్, పెద్దాపురం, గోపాలపురం మండలం.

పై నెంబరు దావా O.S. No. 231/2016 లో దావా సంగతులు తెలియజేయు నిమిత్తం 8, 9 మరియు 10వ ప్రతివాదులుకు శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు దావా సమన్లు పంపినప్పటికి సదరు పై ప్రతివాదులు బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా దావా సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు దావాలో మీకు ఏవైనా అభ్యంతరములు వున్న యెడల **ది. 13-10-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న ఎడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా: 13-10-2025

ఆత్మూరి సత్యనారాయణ
కొవ్వూరు వాదులు తరపు అడ్వకేట్
27-09-25 కొవ్వూరు, సెల్:9849847197

PUBLIC NOTICE

మా క్లయింట్ M/s. శ్రీ రామదాసు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్. కాకినాడ తరపున మేనేజింగ్ డైరెక్టరు వారి సంజాయిషీపై తెలియజేయునది. ఈ క్రింది ఉదహరించిన వాహన యజమానులకు మరియు వాహన రుణదాతలకు (Financiers) తెలియజేయడమైనది ఏమనగా, ఈ క్రింది పట్టికలో ఉదహరించిన వాహన యజమానులు మరియు వాహన రుణదాతలు (Financiers), వారి యొక్క వాహనములకు మరమ్మత్తులు నిమిత్తం మా క్లయింట్ కంపెనీవారికి ఇచ్చి మరామత్తు చార్జీలు మరియు పార్కింగ్ చార్జీలు చెల్లించకుండా మా క్లయింట్ వద్ద నుండి వాహనములను తీసుకొని వెళ్ళకుండా ఉన్నందున సదరు ఖర్చులను చెల్లించి వాహనములను తీసుకొని వెళ్ళమని మా క్లయింటు రిజిష్ట్రీ నోటీసు ద్వారా తెలియజేసినను ఇంతవరకు సదరు చార్జీలును చెల్లించకుండా వాహనములను డెలివరీ తీసుకొనియుండలేదు.

వివరములు

S. No.	Customer Name & Address	Vehicle No.	Model	Chassis No.	Vehicle Entrusted Date	Vehicle Ready for Delivery	Repairs Amount	No. of Days	Parking Amount	Total due amount	Workshop Location	Financier & City
1.	**K.Subrahmanyam,** S/o. Lakshmana Swamy, Door.no:11-3-92, Radhala Peta, Pithapuram, Kakinada District.	AP05TD2457	LPT1613	MAT373023E1N21005	17.08.2024	31.08.2024	47,614/-	370	1,85,000/-	2,32,614/-	SRMT Peddapuram	Self
2.	**K. Siva Ganesh Prasad,** S/o. Satyam, Yerramattipuram, Rayavaram Mandal, East Godavari District-533261	AP16TQ1158	PRIMA 3125	MAT743051J3E15907	04.05.2023	30.11.2023	3,45,383/-	841	4,20,500/-	7,65,883/-	SRMT Rajamahendravaram	M/s Hinduja Leyland Finance Ltd

కావున పైన ఉదహరించిన వాహన యజమానులు మరియు వాహన రుణదాతలు ఈ నోటీసు ప్రచురణ అయిన పదిరోజులలో సదరు మరమ్మత్తు చార్జీలు మరియు పార్కింగ్ చార్జీలు చెల్లించి సదరు వాహనములను తీసుకొని వెళ్ళవలసినదిగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. లేనియెడల సదరు వాహనములను తుక్కుక్రింద అనగా Scrap అమ్మివేసి మా క్లయింటుకి చెల్లించవలసిన ఖర్చుల నిమిత్తం జమ కట్టుకొందురనియు మరియు మిగులు సొమ్ముకు వాహన యజమానులపై దావా వేసి కోర్టు ద్వారా ఖర్చులతో రాబట్టుకొనబడునని ఈ నోటీసు మూలంగా తెలియజేయడమైనది.

కాకినాడ
ది.30-09-2025
M.A.S.SUBRAHMANYAM BABU, LL.M., ADVOCATE
Flat No.F4, S.N.Enclave, Opp. Zilla Parishad Function Hall, Seshasai Street, Ramaraopet, Kakinada - 533 004, Cell: 9701843544